రష్యాకు ప్రయాణించే భారతీయులకు సలహా

రష్యా సైన్యంలో భారతీయ పౌరులు నియమితులవుతున్నారన్న వార్తలు మేము చేస్తూనే ఉన్నాము. గత రెండేళ్లలో ప్రభుత్వం అనేక సందర్భాల్లో ఈ విధానం వల్ల కలిగే ముప్పులు మరియు ప్రమాదాలను నొక్కిచెప్పింది, అలాగే, విదేశాలలో ఉద్యోగ అవకాశాలను అన్వేషించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఉద్యోగ ఆఫర్లకు లోను కావద్దని భారతీయ పౌరులకు ఎప్పటికప్పుడు సూచించింది.

2. రష్యన్ సైన్యంలో చేరడం ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలను పొంది, ఆ తర్వాత భారత ప్రభుత్వాన్ని ఆశ్రయించి తిరిగి రావచ్చనే అవగాహనతో, స్వచ్ఛందంగా ఆ అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న వ్యక్తులను కూడా మేము అనేక సందర్భాల్లో గమనించాము. ఇది ప్రమాదకరమైన మార్గమని, దీనిని ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మరోసారి చెప్పడమైనది

3. వ్యక్తులు స్వచ్ఛందంగా తమ భారతీయ పౌరసత్వాన్ని వదులుకుని, రష్యా పాస్‌పోర్ట్‌ను పొంది, ఆపై రష్యా సైన్యంలో చేరడానికి భారత అధికారులను సంప్రదించిన అనేక సందర్భాలు కూడా ఉన్నాయి. తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాలకు ఆకర్షితులై, కొందరు భారతీయ అధికారులను సంప్రదించకుండానే ఇప్పటికే అలా చేశారు. అటువంటి చర్యల తీవ్రతను మరియు వాటివల్ల తమకు పొంచి ఉన్న ప్రాణాంతక ప్రమాదాలను వ్యక్తులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించడమైనది. అటువంటి చర్యలు తీసుకోవద్దని భారతీయ పౌరులకు ప్రభుత్వం సలహా ఇస్తుంది.

4. స్వచ్ఛంద బృందాలతో సహా ప్రభుత్వేతర సంస్థల ద్వారా రష్యా సైన్యంలో సేవ చేయడానికి విదేశీయులను నియమిస్తున్న విషయం కూడా మా దృష్టికి వచ్చింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వద్ద రిజిస్టర్ చేసుకోని ఏజెంట్ల నుండి ఉద్యోగ ఆఫర్లను స్వీకరించే ముందు, తగిన జాగ్రత్తలు పాటించాలని భారతీయ పౌరులకు సూచించడమైనది.

5. రష్యన్ సైన్యంలో భారతీయ పౌరులందరి భద్రత, శ్రేయస్సు మరియు త్వరితగతిన విడుదలయ్యేలా చూసేందుకు భారత ప్రభుత్వం రష్యా పక్షంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంది.